సాక్షి 16.08.2015

# అభివృద్ధి దేశంగా పేరు తెచ్చుకోవాలి



కురబలకోట: మనది అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల అసోషియేషన్ ప్రధానకార్యదర్శి, మిట్స్ కరస్పాండెంట్ ఎన్. విజయభాస్కర్ చౌదరి పిలుపునిచ్చారు. మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన మాట్లాడుతూ ఏ దేశ అభివృద్ధి, ఆ దేశ యువశక్తిపై ఆధారపడుతుందన్నారు. అనంతరం మిట్స్ కళాశాల చైర్మన్ ఎన్. కృష్ణకుమార్ మాట్లాడుతూ మనం ఎంతో అభివృద్ధి చెందామని పైకి చెప్పుకుంటున్నా ఇంకా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులకు విదేశాలపై ఆధారపడుతున్నామన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా పరిశ్రమల స్థాపించి పదిమందికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు.

విశాలాంధ్ర 16.08.2015

## మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో...



కురబలకోట (వి.వి) : మదనపల్లె సమీపంలోని అంగళ్ళు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 69వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిట్స్ కరస్పాండెంట్ నాదెళ్ళ విజయభాస్కర్‌చౌదరి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.యువరాజ్, పిఆర్‌ఓ మారుతిప్రసాద్, సుజన్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, దాదాఫీర్ పాటు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

